Regd. No H. 634 Andhra Janatha Hyderabad 4 పేజీలు 7 నయాపైసలు

వేలం అమ్మకం
ముషీరాబాద్‌లో ఇమిస్తాన్‌పూర్, రామ్‌నగర్ వద్ద లెవెల్ చేయబడినటువంటి 777 చ॥ గ. వైశాల్యంగల ఒక ప్లాటు ఆదివారం మార్చి 30 వ తేదీన ఉదయం 9 గంటలకు ఆఖరుపాటిగా వేలం వేయబడును. ఈ ప్లాటు పారిశ్రామిక ప్రాంతంలో రోడ్డుమీదనే ఉన్నందు కల్ల నీరు, లైటు మొదలైన సౌకర్యాలు సులభంగా లభింపగలవు.
మెజిస్టిక్ గవర్నమెంట్ అండ్ పబ్లిక్ ఆక్షనర్స్
వాంపల్లి క్రాసింగ్, స్టేషన్ రోడ్, హైదరాబాద్.
(Khan & Sons)

ఆంధ్రజనత

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

మీ పెంటెన్‌కలాల సమస్యలను మావద్ద పరిష్కరించుకోండి
పెన్ కార్నర్
న్యూఖాన్ మహల్ హోటల్ ఎదుగుగా, సుల్తాన్ బజార్, హైదరాబాద్
బంగారు పాళీలకు కిరిగి పాయింటును వేయడం
మా ప్రత్యేకత
డిలక్స్, పార్కర్ పెన్స్ పెలికాన్, మాంట్ బ్లాంక్, పైలట్ వగైరా సరికొత్త స్టాకు వచ్చినది.
అన్ని రకములైన రిపేర్లు చేయబడును.

200063

సంపుటి 4 హైదరాబాద్, బుధవారం 25-3-1959 సంచిక 25

టిబెట్ రాజధాని లాసాలో తిరిగి తీవ్ర స్థాయిలో పోరాటం

హోలీ అల్లర్లు

నడుస్తున్న ట్రెయిన్ నిలిపివేత

అంబాలా, మార్చి 24

హోలీ వినోదాలు జరుపుకొంటున్న పిల్లలు కొందరు ఈ రోజు ఉదయం ఇండర్, నకోడార్ స్టేషన్‌లో మూడు గంటల పాటు ఒక పాసింజర్ ట్రెయిన్‌ను నిలిపివేశారు.

అక్కడ రైల్వే పోలీస్ కార్యాలయానికి అందిన వార్తల ప్రకారం పోబ్నా అనే పట్టణానికి హోలీ తమాషాలకోసం అని కొందరు పిల్లలు నాటుబాంబులు తయారు చేశారట. పాసింజర్ ట్రెయిన్ ఒకటి స్టేషన్ విడిచిపెడుతుండగా బోగీలలో ఒక కుర్రాడు పట్టాల మధ్యగా ఒకచోట కొంత గుర్తుకు పొటాసియమ్ క్లోరేట్ పోసి విడిచి ఎరగనట్టు వెళ్ళిపోవచ్చాడు. ట్రెయిన్ వెమ్మదిగా కదిలి ఆ స్థలాన్ని దాటి కొంచెముందుకు వెళ్ళిన మరుక్షణంలో హఠాత్తుగా అది పేలి పెద్ద చప్పుడు కావటంతో ఇంజన్ డ్రైవర్ వెంటనే ట్రెయిన్‌ను ఆపివేశాడు.

రైల్వే పోలీసులతో కలసి బాంబుల నిపుణుడు ఒకరు వెంటనే ఆ స్థలానికి వచ్చి ట్రెయిన్ వస్తువు పేలిటో అని పరీక్షించగా, నాటుబాంబు, అని తేలింది. పట్టాల మధ్య ఒక చోట నాటుబాంబు పెట్టినట్టు ఒక కుర్రాడు ఒప్పుకొన్నాడు సోదా జరిపి పూర్తి అయేసరికి మూడు గంటలు పట్టింది. ట్రెయిన్ ఆ తర్వాత క్షేమంగా ముందుకు కదిలి వెళ్ళిపోయినది.

అసెంబ్లీ సమీపంలో సభలు, ఊరేగింపులు

హైదరాబాద్, మార్చి 24

మార్చి 26 వ తేదీ ఉదయం 6 గంటల నుంచి మార్చి 28 వ తేదీ అర్ధరాత్రి వరకు అసెంబ్లీ భవనానికి అనైలు లోపల సభలు, ఊరేగింపులు జరపటం గాని, బయటికి మించి గుమిగూడటం గాని జరగరాదని సిటీ పోలీస్ కమిషనర్ ఈరోజున నిషేధాజ్ఞలు జారీ చేశారు.

భారతీయ కళాకారునికి స్వీడిషు ఎకాడమీ బహుమతి

బొంబాయి, మార్చి 24

ప్రముఖ భారతీయ కళాకారుడు, రచయిత అయిన శ్రీ కె. ఎస్. కరంత్‌కు స్వీడిష్ నృత్య ఎకాడమీ బహుమతి లభించినది.

స్వీడిష్ ఎకాడమీ ఆయనకు ఇత్తడి పతకాన్ని బహూకరించినది ఈ పతకానికి ప్రపంచ కళాకారులు అధిక ప్రాముఖ్యం ఇస్తుంటారు.

మరో 26 వేల మందికి పారిశ్రామిక శిక్షణ

కేంద్ర ప్రభుత్వ పథకం

న్యూఢిల్లీ, మార్చి 24

ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు అమలుజరుపు దంచిన పథకాలకు అవసరమయ్యే పనివారిని తయారుచేసే నిమిత్తం 26 వేల మంది కొత్త వారికి శిక్షణ ఇవ్వటానికి కేంద్ర నిర్ణయించుకున్నది.

పై విషయాలు కార్మికఉద్యోగ మంత్రిత్వశాఖ 1958-59 సంవత్సర నివేదిక ద్వారా తెలియ వస్తున్నవి.

పై అదనపు "సీట్ల" లో 21,680 సీట్లు వివిధ రాష్ట్రాలలోను ఉన్న సంస్థలలో రెండవ షిఫ్టు ఏర్పరచటం ద్వారా గాని, కొత్త సంస్థలను నెలకొల్పటం ద్వారాగాని, కల్పించటం జరిగింది. నేషనల్ అప్రెంటిస్ శిక్షణ పథకం క్రింద 060 మంది పురుషులకు, పారిశ్రామిక కార్మికులకు సాయంత్రం తరగతులను నిర్వహించటం ద్వారా 8,000 మందికి శిక్షణ నివ్వటానికి ఏర్పాట్లు జరిగినాయి.

పై సమీక్షా కాలంలో, ఉద్యోగ సూచనాలయాల ద్వారా ప్రతి నెలా అధిక సంఖ్యాకులు ఉద్యోగాలలో చేరటం జరిగిందని, వివిధ పరిశ్రమలలోను భారీలు కూడా అధికంగానే ఉన్నట్టు తెలియ వచ్చినదని, నివేదిక తెలుపుతున్నది.

ఉద్యోగాలు కావాలని తమతమ పేర్లను ఉద్యోగ సూచనాలయాలలో నమోదు చేసుకున్నవారి సంఖ్య కూడా పై కాలంలో అభివృద్ధి కి సూచిం చినది, 1957 డిసెంబరు ఆఖరులో 9,32,099 మంది గా ఉన్న జాబితా 1958 నవంబర్ ఆఖరుకు 11,59,081 గా పెరిగిందని తెలుస్తున్నది.

ద్వితీయ ప్రణాళిక ప్రారంభంలో దేశంలో మొత్తంమీద 196 ఉద్యోగ సూచనాలయాలు ఉన్నవి. ఆతరువాత 96 సూచనాలయాలు మంజూరు చేయబడినాయి కాని, వాటిలో 72 మాత్రమే నెలకొల్పబడి పని ప్రారంభించినాయి. గని కార్మికులకు ఉద్యోగాలను చూచి

[మిగతా 4వ పేజీలో]

6 మాసాలకు ఒకసారి శిఖరాగ్ర సమావేశం

అమెరికా-బ్రిటన్‌ల పథకంపై దౌత్యవర్గాల ఊహాగానం

వాషింగ్‌టన్, మార్చి 24

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్, బ్రిటిష్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్‌ల తుది సమావేశం నిన్నటి రోజున వైట్ హౌస్‌లో జరిగినది.

పై నాయకులిద్దరూ ఒక అరగంట సేపు సంప్రదించుకున్నారని, వారు తమ సమావేశం అతి సంతృప్తికరంగా ఉన్నదని ప్రకటించారని తెలుస్తున్నది.

బెర్లిన్‌పై రష్యాతో జరుగనున్న రాయబారాలు ఫలప్రదం కావలసిన దృఢవిశ్వాసంతో ప్రధాని మాక్మిలన్ నేడు లండన్ చేరుకోబోతున్నాడు.

ఆగస్టులో, రష్యాప్రధాని నికిటా క్రుశ్చేవ్‌తో జరగగలదనుకునే సమావేశం ఫలప్రదమయే పక్షంలో ప్రతి ఆరు మాసాలకు ఒకసారి శిఖరాగ్రసమావేశం జరపాలన్న అభిప్రాయాన్ని గురించి ఐక్-మాక్మిలన్‌లు గతవారం చర్చించినట్టు ఇక్కడి దౌత్య వర్గాలలో భావింప బడుతున్నది.

ప్రభుత్వ ఉన్నతాధికారుల వేసవి సమావేశం స్కాట్లండ్‌లోని గ్లెన్ ఈగిల్సు హోటల్‌లో జరుగవచ్చునని ఇక్కడి దౌత్యవర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.

రైల్వే మంత్రికి మాతృ వియోగం

న్యూఢిల్లీ, మార్చి 24

రైల్వే మంత్రి శ్రీ జగజీవన్ రాం తల్లి శ్రీమతి వాసంతీదేవి నేటి ఉదయం ఇక్కడి తమ కుమారుని నివాసంలో కాలధర్మం చెందారు.

శ్రీమతి వాసంతీదేవి ఆరోగ్యం కొన్నిదినాలుగా బాగుండలేదని తెలుస్తున్నది. ఆమె వయస్సు 90 సంవత్సరాలు. ఆమె చరమ దశలో శ్రీ జగ్‌జీవన్ రాం ఆమెకు ఉపచర్యలు జరుపుతూ ఆమె ప్రక్కనే ఉన్నారు.

భారత దేశం జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

కాలింపాంగ్, మార్చి 24

లాసా నగరంలో తిరిగి పోరాటాలు చెలరేగినట్టు టిబెట్ నుంచి నేడిక్కడకు వచ్చిన వార్తలల్లి తెలుస్తున్నది.

చైనా సైనికులనుంచి గత రెండు మూడు దినాలుగా స్థానిక పరచుకున్న చిన్న మర పిరంగులను ప్రస్తుతం టిబెట్ దళాలు ఉపయోగిస్తున్న, ప్రకూడా పై వార్తలు తెలుపుతున్నవి.

టిబెట్‌కు చెందిన సెరా, డ్రాపోంగ్ అనే రెండు పెద్దబౌద్ధ క్రమాలు చైనా దళాలచే చాలావరకు ధ్వంసం చేయబడినాయని, వాటిలో నివసించే సుమారు 18 వేల మంది లామాలు చైనీయులతో పోరాటానికి టిబెట్ దళాలతో చేతులు కలిపారని కూడా ఈ సందర్భంలో తెలియ వస్తున్నది.

దలైలామా వేసవి విశ్రాంతి భవనం పైన కూడా చైనా వాయుశకటాలు ఎగిరారని, కాని వివరాలేవీ ఇంతవరకు తేరలేదని పై వార్తల ద్వారా తెలుస్తున్నది.

టిబెట్ ప్రభుత్వాధికారులు, వందలాది లామాలు నేడిక్కడి పురమందిరంలో సమావేశమై ప్రస్తుత పరిస్థితిని గురించి చర్చించారు. అనేక తీర్మానాలను ఆమోదించారు.

టిబెట్ పరిస్థితిలో వెంటనే జోక్యం కలిగించుకోవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరుతూ పై సమావేశం మరొక తీర్మానాన్ని కూడా ఆమోదించింది. ఇతర దేశాలు టిబెట్‌తో నూ లేనంత సన్నిహితత్వం టిబెటన్లకు భారతీయులతోనే ఉన్నట్టు కూడా పై తీర్మానంలో పేర్కొనబడినది.

టిబెటన్ అధికారులతోను, లామాలతోనుకూడిన ఒక ప్రతినిధివర్గం, గాంగ్‌టాక్‌లోని భారత రాజకీయాధికారిని రేపు పలకరిస్తుందని, భారత ప్రభుత్వం వెంటనే మధ్యవర్తిత్వాన్ని నెరపని పక్షం టిబెట్‌లో తీవ్ర పరిణామాలు కలుగగలవని ఆయనకు నచ్చచెప్పటానికి ప్రయత్నిస్తుందని వార్తలు తెలుపుతున్నాయి.

భారతీయ రాజకీయ వ్యవహారాల అధికారిద్వారా సంతృప్తికరమైన సమాధానం ఏదీ లభించని పక్షంలో పై ప్రతినిధి వర్గం ఢిల్లీకి వెళ్ళదలచిందని కూడా భావింపబడుతున్నది.

ప్రస్తుతం ఎక్కడ ఉన్నదీ తెలియని దలైలామాకు దీర్ఘాయువును ప్రసాదించాలని చైనాన్ని ప్రార్థిస్తూ స్థానిక ఆశ్రమాలన్నింటిలోను నేడు ప్రత్యేక ప్రార్థనలు జరుపబడినాయి.

నష్టాలు చాలా సంభవించి ఉండవచ్చునట

కాలిమ్‌పాంగ్, మార్చి 24

లాసాలోను, పరిసర ప్రాంతాలలోను ఇంకా యుద్ధం సాగుతూనే ఉన్నట్టు నేడు ఇక్కడికి చేరిన వార్తలు తెలుపు తున్నవి. సంఖ్యా వివరాలు తెలియ నప్పటికీ నష్టాలు చాలా సంభవించి ఉండవచ్చునని ఆ వార్తలు తెలుపుతున్నవి.

టిబెట్ వ్యవహారాన్ని సమితికి నివేదించే యోచన

బ్రిటిష్ కామన్స్ సభలో నేడు పసక్తి రావచ్చు

లండన్, మార్చి 24

టిబెట్ వ్యవహారాన్ని ఐక్యరాజ్య సమితిలో చర్చకు ప్రవేశపెట్ట వలసిందిగా కామన్స్ సభలో రేపు బ్రిటిష్ ప్రభుత్వాన్ని అర్థించవచ్చునని భావించబడుతున్నది.

టిబెట్ పై చైనా సార్వభౌమత్వాన్ని 1948లో బ్రిటన్ చేదరకముగా గుర్తించటం జరగలేదని, దాన్ని గూర్చి ప్రభుత్వం ప్రస్తుత విధానం సమీక్షించి అడుగబోతున్నామని కూడా ఆతడు అన్నాడు.

టిబెట్‌లో ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు ప్రపంచ శాంతికి భంగ కలిగించేవిగా ఉన్నాయి కనుక వీటి యాన్ని ఐక్యరాజ్య సమితికి నివేదించాలనికూడా ఆతడు కోరబోతున్నాడు.

పిల్లల పుస్తకాలకు ప్రభుత్వ బహుమతులు

తెలుగులో 'పాలవాడి పాటలు' 'జంతు ప్రపంచ' ఎన్నిక

న్యూఢిల్లీ, మార్చి 24

బాలసాహిత్యాభివృద్ధిగాను కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన పథకం క్రింద ఇటీవలజరిగిన నాల్గవ పోటీ పరిశీలనకు కేంద్ర విద్యా మంత్రి వ్యాళ్ళ నేడు ప్రకటించింది.

18 వివిధ భారతీయ భాషలలో వ్రాయబడిన 24 ముద్రిత గ్రంథాలు లేక వ్రాతప్రతులకు బహుమతులు ప్రసాదింపబడినవి.

పై గ్రంథాల రచయితలకు ఒక్కొక్కరికి 500 రూపాయల చొప్పున బహుమతులు ఇవ్వబడనవి.

తెలుగులో శ్రీ బి. వి. నరసింహారావు వ్రాసిన "పాలవాడి పాటలు" అనే పుస్తకానికి, శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యంగారు రచించిన "జంతుప్రపంచం" అనే గ్రంథానికి పై పోటీలో బహుమతులు లభించినవి.

మూడవ బాల వాఙ్మయ రచన పోటీలో బహుమతులు పొందిన ఐదుగురు రచయితలకు ఒక్కొక్కరికి మరొక 500 రూపాయలు బహూకరింపబడనున్నట్టు కేంద్ర విద్యాశాఖ ప్రకటించింది.

పై నిర్ణయం ప్రకారం శ్రీ నటరాజ రామకృష్ణగారికి, వారు రచించిన "నవ్వు నవ్వాలి" అనే గ్రంథానికి మరొక 500 రూపాయలు లభిస్తాయి.

ప్రథమ, ద్వితీయ ప్రణాళికల కాలములో, ఇప్పటికీ బాల వాఙ్మయాభివృద్ధి పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం 800 పుస్తకాలకు బహుమతులను ప్రసాదించటం జరిగింది.

శాలిస్బరీ, మార్చి 24

న్యాసాలాండ్ ఆఫ్రికన్లు ముగ్గురు నేడు ఇక్కడ నామ్ చేశారు ప్రాంతంవద్ద అరెస్టు కాబడ్డారు.

ఇరాక్ ప్రభుత్వానికి ఆయుధ సహాయం

బ్రిటన్, అమెరికాల మధ్య అంగీకారం కుదిరినట్టు 'న్యూయార్క్ టైమ్స్' వార్త

న్యూయార్క్, మార్చి 24

ఇరాక్‌కాని అబ్దుల్ కరీమ్ కాశిమ్ ప్రభుత్వానికి ఆయుధాలు అందచేయటానికి అంగీకరిస్తున్నానని బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు హామీ ఇచ్చినట్టుగా "న్యూయార్క్ టైమ్స్" పత్రిక ప్రచురించిన వార్తలపై వ్యాఖ్యానించటానికి బ్రిటిష్ అధికారులు గాని, అమెరికన్ అధికారులు గాని నేడు అంగీకరించలేదు.

మధ్య ప్రాచ్యంలో సోవియట్ ఎత్తుగడలనుకి రోధించటానికి అటువంటి సహాయం ఎంతయినా తోడ్పడుతుందనిమాక్మిలన్‌తో ఈ వారాంతం జరిపిన చర్చలలో ఐసెన్‌హోవర్ అన్నట్టు ఆ పత్రిక వ్రాసినది. బ్రిటన్‌కు తోడుగా ఇరాక్ ప్రభుత్వానికి అమెరికా కూడా ఆయుధాలు సంపేది, లేనిది ఐసెన్‌హోవర్ ఆ సమస్యను భవిష్యత్ నిర్ణయానికి వదిలి ఉంచాడట.

ఏదైతేనేం మొత్తం మీద తటస్థ ప్రాంతం అని చెప్పుకొంటున్న ఇరాక్ ప్రభుత్వానికి సహాయం చేసే విషయం [illegible] ఇరువురికి ఉభయదేశాలు [illegible] పత్రిక వ్రాసినది.

మాలాదీవులకు చేరువలో బ్రిటిష్ యుద్ధనౌక

తిరుగుబాటుదార్లకు ఊతం ఇచ్చే నిమిత్తం దిగినట్టు వార్త

కొలంబో, మార్చి 24

ప్రభుత్వంపై తిరుగుబాటు సాగిస్తున్న దక్షిణ ప్రాంతాలలోని వారికి అండగా నిలబడే ఉద్దేశంతో మాలాదీవులకు సమీపంగా హిందూ మహాసముద్రంలో బ్రిటిష్ నౌకా దళానికి చెందిన యుద్ధ నౌక ఒకటి దిగుతున్నట్టు తెలియవస్తున్నదని మాలాదీవి ప్రభుత్వం నేడు ఒక ప్రకటనలో వెల్లడించినది.

ఈ విషయాన్ని అంతర్జాతీయ స్థాయిలో చర్చించటానికి మాలాదీవి ప్రభుత్వం పూనుకొంటున్నట్టు కూడా ఆ ప్రకటనలో పేర్కొనబడినది. యుద్ధ నౌక దిగటానికి సంబంధించిన ఇతర వివరాలు గాని, అంతర్జాతీయంగా ఈ విషయాన్ని ఎవరితో సంప్రదించేదీ మాలాదీవి ప్రభుత్వం వెల్లడించలేదు.

తన బర్మాలో పర్యటిస్తున్న ప్రభుత్వాధ్యక్షుడు [illegible] పడగా [illegible] ప్రకటించినది.

ఇరాక్, అరబ్ రిపబ్లిక్ వి బేధాలు

మధ్య వర్తి పరిష్కారానికి ఉభయ దేశాల అంగీకారం

కైరో, మార్చి 24

ఉభయదేశాల మధ్య వివాదాన్ని పరిష్కరించటంలో అరబ్‌లీగ్ మధ్యవర్తిత్వానికి ఇరాక్, అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వాలు అంగీకరించినవి.

గడచిన ఒకటి, రెండు వారాలలో అత్యంత తీవ్ర స్థాయికి వెళ్ళిన విభేదాలను పరిష్కరించటానికి గాను అరబ్‌లీగ్ రాజకీయ సంఘం కిరుట్‌లో మార్చి 31 వ తేదీన సమావేశమౌతున్నది.

అరబ్‌లీగ్ మధ్యవర్తిత్వం వహించాలన్న ప్రతిపాదన సుడాన్‌లో గతవారం చేయబడి, లీగ్ రాజకీయ సంఘం ఆ విషయంపై గత మూడు రోజుల్లో చర్చలు జరిపిన అనంతరం కిరుట్ సమావేశానికి ఒక తేదీని నిర్ణయించడం జరిగినది. మధ్యవర్తిత్వానికి అంగీకరిస్తున్నట్టు ఉభయ ప్రభుత్వాలు సంతకం చేసి ఒక అంగీకారాన్ని అందజేశాయట.

కిరుట్‌లో జరుగబోయే సమావేశానికి ఇరాక్, అరబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రులు కూడా హాజరౌతారు. బహుశా నాసర్, కాశిమ్ సమావేశానికి కూడా ఇది తోడ్పడవచ్చునని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

ఉదయ శంకర్ దంపతులకు సన్మానం

హైదరాబాద్, మార్చి 24

ప్రపంచ ఖ్యాతి గాంచిన నాట్యకళాకారులు ఉదయశంకర్ దంపతుల గౌరవార్థం ఇక్కడ ప్రభుత్వ సంగీత నాట్య పాఠశాలలో సన్మానం జరిగినది.

ప్రిన్సిపాల్ శ్రీ దాంతాళే, ఇతర అధ్యాపకులు అతిథులకు స్వాగతమిచ్చారు.

నాట్య కళారంగంలో శ్రీ ఉదయశంకర్ కృషిని ప్రిన్సిపాల్ ప్రశంసించారు.

నెహ్రూ ఇంట హోలీ వేడుకలు

న్యూఢిల్లీ, మార్చి 24

హోలీ పండుగ సందర్భంగా ప్రధాని నెహ్రూ ఇంట ఈరోజున భోజ్‌పురి సంగీతం, భోజ్‌పురి జానపద నృత్య కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి.

తన ఇంటి ఆవరణంలో కూర్చుని భోజ్‌పురి కళాభిమానులైన దాదాపు 200 మందితో ప్రధాని నెహ్రూ వాటిని ఆనందంతో తిలకించారు.

భోజ్‌పురి సమాజంవారి ఆధ్వర్యాన ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి. కార్యక్రమం చివరి భాగంలో కళాకారుల్లో ఒకరు కమ్మని కంఠంతో ఒక ఉర్దూ గేయాన్ని పాడటంతో అందరిలో హోలీ ఉత్సాహం నెలకొంది. ఒకరిమీద ఒకరు రంగులు చల్లుకొన్నారు. స్త్రీలు, పురుషులు, పిల్లలు అనేక మంది నెహ్రూ చుట్టూ చేరి ఆయన ముఖంనిండా "గులాల్" పులిమారు.

మార్మిలన్ లండన్ తిరిగి ప్రయాణం

వాషింగ్‌టన్, మార్చి 24

ఐసెన్‌హోవర్‌తో నాల్గు రోజుల సంభాషణల అనంతరం బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ నేడు లండన్ బైల్డేరి వెళ్ళిపోయారు.

న్యాసాలాండ్ సంఘటనలపై విచారణ

లండన్, మార్చి 24

న్యాసాలాండ్‌లో ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలను విచారించటానికి గాను బ్రిటిష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమిస్తున్నట్టు పార్లమెంటులో నేడు వెల్లడించబడినది.

వ్యవసాయంలో నవీన సాధనాల వినియోగం

రైతులకు ఉప రాష్ట్రపతి ఉద్బోధ

షోలాపూర్, మార్చి 23

వ్యవసాయంలో కొత్తరకం పనిముట్లను, సాధనాలను ఉపయోగించి భూసారం చెడకుండా జాగ్రత్తపడాలని భారత ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేడు ఆకాంక్ష రైతులకు ఉద్బోధించారు.

రైతులు, కలసికట్టుగా, సేవాభావంతో కృషి జరపాలని ఆయన అన్నారు.

ఇక్కడకు ఇరు వైపుల దూరాన్నుంచి పెద్ద భూసార తడి పథకాలు ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో పై విధంగా అన్నారు.

దేశ జనాభాలో 70 శాతానికి వ్యవసాయమే జీవనాధారమనీ, కాని నేటి కూడా మనంవ్యవసాయసంపద్వృద్ధి సాధించలేకపోవటం శోచనీయమని ఆయన అన్నారు. స్పుత్నిక్ యుగం అవతరించిన తర్వాత రైతులు ఇళపాత పద్ధతులను విడిచిపెట్టి నవీన సాధనాలను ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు.

శాస్త్ర విజ్ఞానాన్ని వినియోగించుకొంటే లక్షలాది ప్రజల దారిద్ర్యం తొలగిపోగలదని ఆయన అన్నారు.

రాజధానికి శ్రీ ఢాగే తదితరుల పునరాగమనం

హైదరాబాద్, మార్చి 24

దేశంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ ప్రాజెక్టులను సందర్శించిన 20 మంది పార్లమెంట్ సభ్యుల బృందం నేడు హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు.

శ్రీ వి. ఢాగే ఈ బృందానికి నాయకత్వం వహించారు.

వివిధ రాజకీయ పక్షాలకు చెందిన సభ్యులతో ఈ బృందం చిత్తరంజన్ రైలు ఇంజన్ నిర్మాణ కేంద్రాన్ని, దామోదర వ్యాలీ ప్రాజెక్టును, మైథాన్ జల విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని, సింధ్రీ ఎరువుల ఫ్యాక్టరీని, రూర్కెలా, భిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ స్థలాలను చూసి వచ్చారు.

దేశం నలుమూలలా బ్రహ్మాండమైన నిర్మాణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని కళ్ళారా చూడడం అద్భుతంగా ఉన్నదని శ్రీ ఢాగే అన్నారు.

అబ్దుల్ హమీద్ అరెస్టు

శ్రీనగర్, మార్చి 24

శాంతి, భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నాడన్న కారణంపై నేషనల్ కాన్ఫరెన్సు నుంచి ఇటీవల బహిష్కరించబడిన మీర్జా అఫ్జల్ బేగ్ అబ్దుల్ హమీద్‌ను కాశ్మీర్ పోలీసులు నేడు అరెస్టు చేశారు.

కొత్తగూడెంలో వర్తకుల హర్తాళ్

కొత్తగూడెం, మార్చి 24

కొత్తగూడెం వర్తక సంఘ కార్యదర్శి శ్రీ శేక్‌మల్ బరిగోను స్థానిక పోలీసు అధికారులు దుర్భాషలాడి, ఆయనపై చెయ్యి చేసుకొన్నందుకు నిరసనగా కొత్తగూడెంలోని వ్యాపారస్తులంతా రెండు రోజులపాటు హర్తాళ్ జరిపారు.

కార్యదర్శి శ్రీ బరిగోను పోలీసు స్టేషన్‌కు తీసుకురావలసినదిగా కొత్తగూడెం పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఇటీవల ఒక కానిస్టేబుల్‌ను ఆయన దగ్గరకి పంపినట్టు, అయితే, ఏదో పనిలో ఉండి ఆయన కొంత ఆలస్యంగా వెళ్ళగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఉభయులుకలిసి ఆయనని నానా దుర్భాషలాడి, కొట్టినట్టు తెలుస్తున్నది.

చెరుకు సాగుబడిని పెంచే ఉద్దేశం

ఇప్పట్లో లేదని శ్రీ ఎ. ఎమ్. థామస్ వివరణ

పుయ్యూరు, మార్చి 24

ఆహార సమస్య పూర్తిగా పరిష్కారమయేవరకు చెరుకు సాగుబడినిపెంచివేసే ఉద్దేశం లేదని కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. ఎమ్. థామస్ నేడు ఇక్కడ అన్నారు.

ప్రస్తుతం సాగుబడి అవుతున్న మేరలోనే ఎరువులు, మేలిరకం విత్తనాలు ఉపయోగించి ఉత్పత్తిని పెంచటానికి కృషి చేయాలని చెరుకుఉత్పత్తిదార్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

పుయ్యూరు సుగర్ ఫ్యాక్టరి రెండవదశ విస్తరణ విభాగానికి శ్రీ థామస్ నేడు ప్రారంభోత్సవం జరిపారు. ఫ్యాక్టరీకి అవసరమయిన యంత్రపరికరాలను త్వరితగతిని ఉత్పత్తి చేసుకోగలిగినందుకు యజమానులను అభినందించి, ఇండియా ఈ విషయంలో త్వరలోనే స్వయం పోషకత్వాన్ని సాధించగలదని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

హైదరాబాద్, మార్చి 24

విజయవాడలోని ఆంధ్ర లయోలా కళాశాల విద్యార్థులు 82 మంది రేపు రాజభవన్ గవర్నర్ భవనానికి వెళ్ళి ఆయనను చూచారు.

సెలవు

హోలీ పండుగ సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కనుక రేపటి పత్రిక వెలువడదు.

సంపాదకుడు,
'ఆంధ్రజనత'

వికృతి నామ సంవత్సరం

బుధవారం, మార్చి 25, 1959
ఫాల్గుణ బహుళ పాడ్యమి
పాడ్యమి రా॥ 12-18
హస్త రా॥ 12 32
తర్వాత ఉ॥ 9-47మొ॥ 11-19కు.

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం: 4402
మేనేజ్‌మెంట్: 4950

బుధవారం, మార్చి 25, 1959

మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు

ఆహారోత్పత్తి విషయానికి సంబంధించినంత వరకు మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ప్రాముఖ్యత తక్కువైనదేమీ కాదు. నిర్వహణలో సౌలభ్యం, పెట్టుబడి ఖర్చు అట్టే లేక పోవటం అటుంచి, వ్యవసాయోత్పత్తిని పెంచటంలో పెద్ద ప్రాజెక్టులతో ఇవి ఏ విషయంలో గానీ తీసిపోవు.

మొదటి ప్రణాళికలోగాని, ద్వితీయ ప్రణాళికలో గాని రాష్ట్రంలో పెద్ద ప్రాజెక్టులు అనేకం జేర్చబడిన మాట నిజమే. కొన్ని అమలు లోకి కూడా వచ్చాయి. కాని విచిత్రమైన విషయం ఏమిటంటే రాష్ట్రంలో ఇప్పటికీ అనేక లక్షల ఎకరాల భూమికి తగినంత నీటిసౌకర్యం లభించటం లేదు. దీన్ని సరిపెట్టుకోవటానికిగాను పంచవర్ష ప్రణాళికల్లో తిరిగి మళ్ళీ మరికొన్ని పెద్ద ప్రాజెక్టులను ప్రవేశ పెట్టటానికి యత్నించటం, పెట్టుబడి లోపమనల్లగాని అవసరమైన సామగ్రి తగినంత కేంద్రసహాయం లభించకపోవటంవల్లగాని పథకాలు కాగితం మీదనే ఉండిపోయి, లేక మరో ప్రణాళికకు వాయిదా వేయబడటంజరిగి ఇరిగేషన్ వ్యవహారాల్లో రాష్ట్రప్రభుత్వం ప్రస్తుతపరిస్థితి ఒక విష చక్రంలో పడ్డట్టుగా ఉన్నది. దీనికి తోడు నిర్మించబడిన ప్రాజెక్టులతో పాటు ఏదో ఒకటి చెబుతిని దాన్ని మరమ్మతు చేయటానికిగాను మరి కొన్ని కోట్లు ఖర్చు కావటం జరుగుతున్నది. ఉదాహరణకు కదం ప్రాజెక్టు విషయాన్ని ఈ సందర్భంలో చెప్పుకోవచ్చు. ఇరిగేషన్ పద్దులకు కేటాయించబడిన డబ్బు తక్కువగా ఉన్నదని ఒక వైపు బాధ పడుతుంటే, ఇటువంటి అనవసర నష్టాలు ఎంత బాధ కలిగిస్తాయో వేరె చెప్పనవసరం లేదు.

కాబట్టి ఇరిగేషన్ వ్యవహారాలకు సంబంధించిన ఈ విష చక్రంనుంచి తప్పుకొనే మంచి పరిస్థితులు సర్వడేలోగా రాష్ట్ర ప్రభుత్వం తన దృష్టిని మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పై కేంద్రీకరించటం ఎంతైనా మంచిది. లేకుంటే 'రెంటికీ చెడిన రేవడి' అన్నట్టు అటు పెద్ద ప్రాజెక్టులు లేక, చిన్న ప్రాజెక్టులు లేక రాష్ట్ర రైతాంగం పరిస్థితి అన్ని విధాలా అధ్వాన్నం కాగలదు.

ఇరిగేషన్ పద్దుకు సంబంధించిన డిమాండ్లపై రాష్ట్ర అసెంబ్లీలో మొన్నటి దినం చర్చ జరిగినప్పుడు మైనర్ ఇరిగేషన్ చెరువులన్నిటినీ సక్రమంగా నిర్వహించినట్లయితే తెలంగాణాలో ఆహారోత్పత్తి ఎంతైనా అభివృద్ధి చెంది ఉండేదని ఒక సభ్యుడు అన్నాడు. ఇది అక్షరాలా నిజం. తెలంగాణాలో మైనర్ ఇరిగేషన్ పథకాల అభివృద్ధి చాలా కాలంగా అలక్ష్యం చేయబడుతున్నవి. కొత్త వాటిని నిర్మించటం అలా ఉంచి, ఉన్న చెరువులు, కుంటలు ప్రతి యేటా దెబ్బతిని వాటిని బాగుచేయక పోవటం మూలంగా ప్రస్తుతం అవి పూర్తిగా పాడైపోయిన స్థితిలో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా వాటిని మరమ్మతు చేయటానికి పూనుకోవాలి.

ఇది జరిగితే తెలంగాణాలో ఆహారోత్పత్తి ఎంతైనా అభివృద్ధి కాగలదు. ఆ తర్వాత కొత్త మైనర్ ఇరిగేషన్ పథకాలను ఆలోచించి ముందుగా వాటిని కొరత జిల్లాలలో అమలు పర్చటానికి పూనుకోవాలి. ఈ కార్యక్రమాన్ని పంచాయతీలకు అప్పగించటం మంచిదేమో!

దావానలం మధ్య చిక్కుకొన్న యాత్రికుల దుర్మరణం

నల్లమలై అడవుల్లో విషాద సంఘటన

కర్నూలు, మార్చి 28

ఇక్కడికి 60 మైళ్ళ దూరంలోఉన్న అహోబిలంలోని ఉగ్ర నరసింహస్వామిని దర్శించే నిమిత్తమై వెళుతున్న అయిదుగురు యాత్రికులు వారంరోజుల క్రిందట నల్లమలై అడవుల్లో దావానలం మధ్య చిక్కుకొని నిలువెల్లా దగ్ధమై చనిపోయారు.

వెళ్ళిన ఆరుగురులో ఒక మహిళ గుట్టుకు బ్రతికి బైటపడ్డాడు. జరిగిన విషాద సంఘటనకు సంబంధించిన సమాచారాన్ని తెలియజేశాడు. నల్లమలై అడవులగుండా అహోబిలానికి వెళ్ళుతున్న సమయంలో యాత్రికులలో ఒకరు అగ్గిపుల్ల గీచి అర్పకుండా క్రింద పడేశాడట. అది ఎండుగడ్డిలో పడి అంటుకొని కొద్ది సేపట్లో అడవి అంతా పెద్ద దావానలం వ్యాపించి యాత్రికులని చుట్టుముట్టిందట. ఎటు తప్పించుకోవటానికి వీల్లేక యాత్రికులు అందులో పడిభస్మమైపోయారు.

వైద్య రంగానికి ప్రత్యేకంగా అణుశక్తి రియాక్టర్

అట్లాంటా, న్యూయార్కు, మార్చి 22

ఇక్కడి బ్రూక్‌హేవెన్ లేబరేటరీ వారు ప్రత్యేకంగా వైద్య రంగం నిమిత్తం నిర్మించిన అణుశక్తి రియాక్టర్‌లో స్థిరమైన గొలుసుకట్టు (చైన్) రియాక్టర్ సాధించబడినది.

ఇక్కడ కొత్తగా 50 లక్షల డాలర్ల ఖర్చుతో ఏర్పాటవుతున్న వైద్య పరిశోధన కేంద్రంలో ఈ రియాక్టర్ ఒక భాగం. ఇక్కడ పరిశోధన నిమిత్తం ఉండే రోగులకు 48 పడకలు గల ఆసుపత్రి, అణుశక్తి వైద్య ప్రయోజనాలు పరిశీలించే లేబరేటరీలు కూడా ఉంటవి.

గ్లియోబ్లాస్టమా మల్టిఫార్మే అనే ఒక రకపు మెదడు కాన్సర్ వ్యాధి బారిపే కొత్త చికిత్సలో ఉపయోగపడటం సహా ఈ రియాక్టర్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నవి.

ఆంధ్రప్రదేశ్ సైకిలు రిక్షా ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం

విజయవాడ, మార్చి 23

ఈనెల 31వ తేదీ ఉదయం విజయవాడ గ్రొత్తపేటలో ఫెడరేషన్ కార్యాలయ భవనములో శ్రీ కొత్తపల్లి చినపిచ్చయ్యగారి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరుగుతుంది.

సంక్షిప్త వార్తలు

లండన్, మార్చి 28

న్యాసాలాండ్‌లో బ్రిటిష్ గవర్నర్‌కు, ఇతర తెల్లజాతి అధికారులను హత్యచేయటానికి ఆఫ్రికన్లు కుట్రపన్నినట్లు నేడు బ్రిటిష్ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

○ ○ ○

బొంబాయి, మార్చి 28

వచ్చే ఏప్రిల్ నెలనుంచి 1960 వసంవత్సరం మార్చినెలవరకు పరిమితంగా కొబ్బరిబొండాల ఎగుమతి, అనుమతించాలని భారత ప్రభుత్వం నిశ్చయించినది.

○ ○ ○

న్యూఢిల్లీ, మార్చి 28

లాహాసా నగరంతో ఇక్కడనుంచి వైర్‌లెస్ టెలిగ్రాఫ్ సంబంధాలకు అవరోధమేర్పడినప్పటికీ సఫలీకృతంగా మళ్ళీ ప్రసారం చేసేవరకు టెలిగ్రాములు అంగీకరించబడవని తంతి, తపాలా డైరెక్టర్ జనరల్ నేడొక ప్రకటన చేశారు.

○ ○ ○

న్యూఢిల్లీ, మార్చి 28

స్వీడిష్ వాణిజ్య ప్రతినిధివర్గసభ్యులు నిన్న బొంబాయినుంచి ఇక్కడకు వచ్చారు. ఇవాళ వారు కేంద్ర వాణిజ్య ఉపమంత్రిని కలుసుకున్నారు.

○ ○ ○

న్యూఢిల్లీ, మార్చి 28

ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ అదాయ వ్యయాలను పరిశీలించిన ఒక కమిటీ కార్పొరేషన్ విపరీతంగా, వద్దూ వద్దూ లేకుండా ఖర్చు చేస్తున్నట్టు విమర్శించినది.

○ ○ ○

తిరుచునాపల్లి, మార్చి 28

తిరుచునాపల్లిలోని రంగనాథాలయంలో అగ్నిప్రమాదం సంభవించి మూడువేల రూపాయల నష్టం వాటిల్లినది. మూల విగ్రహానికిగాని, ఇతర విగ్రహాలకుగాని నష్టం కలగలేదు.

○ ○ ○

అమ్మాన్, మార్చి 28

జోర్డాన్ పార్లమెంట్‌లో నేడువచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదించబడినది. వచ్చే సంవత్సరం ఖర్చయ్యే 880 లక్షల పౌండ్ల నగభాగం రక్షణ పద్దుక్రింద కేటాయించబడినది.

○ ○ ○

న్యూఢిల్లీ, మార్చి 28

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ వివాదములో జోక్యం చేసుకోవలసిందిగా ఒక లేఖ ద్వారా యు. పి. మంత్రి శ్రీ చరణ్ సింగ్ కాంగ్రెస్ హైకమాండ్‌కు విజ్ఞప్తి చేశారు.

కాన్పూరు జనపనార వ్యవహారం

విచారణాసంఘం నియామకం

న్యూఢిల్లీ, మార్చి 28

కాన్పూరులోవున్న మహేశ్వరీదేవి జూట్ మిల్ లిమిటెడ్ వ్యవహారాలు విచారించేందుకు ఇండియా ప్రభుత్వం ఒక విచారణాసంఘాన్ని నియమించినట్లు వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖ మొన్నటిదినం ఒక పత్రికా ప్రకటనలో వెల్లడిచేశారు. 1951 సంవత్సరపు పరిశ్రమల అభివృద్ధి క్రమీకరణ చట్టంలోని 15 వ సెక్షనుక్రింద ఉత్తర్వు అయిన యీ విచారణాసంఘంలో అధ్యక్షులు శ్రీ బి. పి. ఖేడియా జనుము వ్యవహారాల కమిషనరు శ్రీ ఎస్. పౌల్, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వపరిశ్రమల డైరెక్టరు శ్రీ ఎమ్. ఎస్. దాస్ సభ్యులుగానూ ఉన్నారు.

భారతీయులలో బ్లడ్ ప్రెషర్ పాశ్చాత్యులలో కంటే తక్కువట

న్యూయార్కు, మార్చి 28

ఇండియాలో ఏటువంటి వారిలో బ్లడ్‌ప్రెషర్ ఉన్నదో గురించి ఇద్దరు జరిపిన సర్వే ఈ నెల "సర్క్యులేషన్" సంచికలో ప్రచురించబడింది. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ వారి పత్రిక ఇది.

న్యూఢిల్లీ డాక్టర్లు అయిన ఎస్ పద్మావతి, సావిత్రి గుప్త కలిసి ధనికులు, పేదలను పరీక్షలు చేసి తేల్చిన వివరాలు ఈ వ్యాసంలో పేర్కొనబడ్డాయి.

విచిత్రమేమిటంటే, ధనికులలో అన్ని వయస్సులలో ఉన్నవారికి కూడా పేదవారికంటే హెచ్చుగా బ్లడ్‌ప్రెషర్ ఉన్నదనీ, ఇండియాలో అన్ని ఆర్థిక తరగతులవారిలోనూ అమెరికన్‌లలో కంటే తక్కువ బ్లడ్‌ప్రెషర్ ఉన్నట్టు కనిపిస్తున్నదని వీరు కనిపెట్టారు.

ఇండియన్‌లలో ఏ తరగతులవారిలో ఎంతెంతగా బ్లడ్‌ప్రెషర్ ఉన్నదో నిజమయిన సమాచారాలు ఇదివరకు అట్టే లేవనీ, పాశ్చాత్యులలో కంటె భారతీయులలో బ్లడ్‌ప్రెషర్ తక్కువని సామాన్యంగా భావిస్తుంటారనీ, తమ పరిశోధనవల్ల ఇది నిజమని తేలిందనీ ఈ డాక్టర్లు వివరించారు.

బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ ఇటీవల రష్యా వెళ్ళినప్పుడు ప్రధాని కృశ్చేవ్ మాస్కోలో ఆయనని ఆహ్వానించి సంభాషిస్తున్న దృశ్యం.

భూమి ఆకారం

వాన్‌గార్డ్ ఉపగ్రహం సేకరించిన కొత్త సమాచారం

అమెరికా క్రిందటి మార్చి 17 వ తేదీన (సరిగా సంవత్సరం క్రిందట) అంతరిక్షంలోకి పంపిన తొలి వాన్‌గార్డ్ ఉపగ్రహం ఇప్పటికీ భూమి ఆకారం గురించి అమూల్యమైన సమాచారం పంపుతున్నది.

ఈ నెల 17 వ తేదీ సాయంత్రం 5-45 గంటల (భారత కాలమానం) కు 3 25 పౌనులు తూకం గల ఈ ఉపగ్రహం గోళం భూమిచుట్టూ 8,291 ప్రదక్షిణాలు పూర్తిచేసింది. ఇప్పటికి ఇది 18,18,18,211 మైళ్ళు పయనించింది అమెరికా రక్షణ శాఖ ఈ సంగతులు ప్రకటించింది.

వాన్‌గార్డు ఉపగ్రహంలో నిరేడియో ఇప్పటికీ రోజూ సమాచారాన్ని భూతల స్వీకరణ కేంద్రాలకు పంపుతూనే ఉన్నది. ఈ రేడియో అవ్యయ సౌరశక్తితో నడిచే బ్యాటరీలతో పని చేస్తున్నది. ఇది కలకాలం ఇట్లానే ఉంటుందని భావిస్తున్నారు.

అమెరికాలో ఈ వాన్‌గార్డు తొలి వార్షికోత్సవం జరిపారు. ఈ సందర్భంలా వాన్‌గార్డు ఉపగ్రహాల కార్యక్రమం మేనేజర్ జాన్ పి. హేగెన్ మాట్లాడుతూ సంవత్సర ప్రాయపు ఈ ఉపగ్రహం "ఆకాశం నుంచి అతి దూర ప్రసారాలు నిరంతరంగా జరుపుతూ" ప్రతిరోజూ కొత్త రికార్డులు నమోదు చేస్తున్నారు.

శ్రీ హేగెన్ ఇంకా ఇట్లా చెప్పారు: "మన మనుషులు ఈ నాటికంటే ఇంకా అధునాతనమైన పరికరాల ద్వారా అప్పుడు కూడా ఈ తొలి వాన్‌గార్డు ఉపగ్రహాన్ని భూమి, వాతావరణాల విజ్ఞాన సమాచారం రాబట్టడానికి వినియోగించుకొంటూ ఉంటారు. వ్యోమ నౌకలలో ఉపయోగించే బ్యాటరీలు సౌర శక్తితో పనిచేసే వాటిని కనిపెట్టటానికి ఈనాడు జరిగే సఫల మహాకృషి ఇందుకు కారణమైంది."

1958 మార్చి 17 న ఈ తొలి వాన్‌గార్డు ఉపగ్రహాన్ని ప్రయోగించిన అనంతరం దాని అభోజీ (అతి దూర గమనం)లో 11 మైళ్ళు, అతి సమీప గమనం (పెరిగీ) లో ఒక మైలు తేడా వచ్చింది.

కేప్ కానవరాల్ (ఫ్లారిడా)లో దీనిని ప్రయోగించిన నాడు దీని అతిదూరం 2462.5 మైళ్ళు. అతి సమీపదూరం 406.5 మైళ్ళు ఉన్నది. ఇప్పుడు జాజాగా లభించిన లెక్కలనుబట్టి ఇది 2452.2 మైళ్ళు; 406.9 మైళ్ళు ఉన్నట్లు తేలింది

అసాధారణ నిలకడ గల ఈ ఉపగ్రహం ఆకాశంలో 200 ఏళ్ళకు పైగా ఉంటుందని రక్షణశాఖ పేర్కొన్నది.

ఈ ఉపగ్రహం వలయపు వర్తనాన్ని బట్టి భూమి ఆకారం గురించి కొత్త సమాచారాన్ని శాస్త్రవేత్తలు కనిపెట్టగలిగారు. వీటిని బట్టి భూమి కొంతవరకు బేరీ పండు ఆకారంలో ఉంటుందని అర్కిటిక్ ప్రాంతంలో సన్నగిలిన ఉన్నదని తెల్పారు.

వీటివల్ల సముద్ర మట్టాలను గురించి కూడా వెనుకటి నమ్మకం మార్చుకోవలసి వచ్చింది ఉత్తర ధ్రువపు కప్పు వద్ద సముద్రమట్టం ఇంతవరకూ అనుకొంటున్న దానికంటే 50 అడుగులు తక్కువగా ఉన్నదని దక్షిణ ధ్రువపు, కప్పు వద్ద అనుకొంటున్న దానికంటే 50 అడుగులు తక్కువగా ఉన్నదని తేలింది

ఉత్తరార్థగోళంలో ధ్రువపు కప్పు వెలువల సముద్రమట్టం 25 అడుగులు తక్కువగా ఉన్నదనీ, అట్లానే రెండవ వైపు ముందు అనుకొంటున్న దానికంటే 25 అడుగులు ఎత్తుగా ఉన్నదని తేలింది.

వీటి అన్నింటినీబట్టి భూమి ఆకారం బేరీ పండు ఆకారంలో ఉన్నదని అమెరికా నేషనల్ ఏరోనాటిక్ అండ్ స్పేస్ ఏడెన్సీ (నాసా) సంస్థ శాస్త్రజ్ఞులు కొత్త సిద్ధాంతం చేశారు.

తొలి వాన్‌గార్డు ఉపగ్రహం పంపే సమాచారాన్నిబట్టి ఇదివరకు అనుకుంటున్నట్టు భూమి మెత్తటిది కాదని తేలుతున్నట్టు నాసా శాస్త్రవేత్తలు తెలిపిస్తున్నారు. ఈ భూమి లోపలి పేరాతి బలాన్ని గురించి తెలిసికొనటంలో శాస్త్రవేత్తలకు ఈ ఉపగ్రహం పంపే సమాచారం తోడ్పడగలదని నమ్ముతున్నారు.

భూమి నిర్మాణపు తీరు. భూమ్యాకర్షణ క్షేత్రపు రూపము గురించి కూడా ఈ ఉపగ్రహం కొత్త సమాచారం ఇవ్వగల దనుకొంటున్నారు.

నిజానికి ఈ తొలివాన్ గార్డు మూడు అంచెల వాహనం. అన్ని అంచెలు పని చేసేటట్లు చూడటానికి మాత్రమే ఉద్దేశించబడింది. కాగా ఇది పంపిన శాస్త్ర సమాచారం శాస్త్రవేత్తలకు లభించిన అదనపు ఫలితం అవవచ్చును.

ఈ ఉపగ్రహం 2500 మైళ్ళ ఎత్తువరకు గల వాయువు సాంద్రతలను గురించి కూడా కొత్త సమాచారం పంపిందని రక్షణ శాఖ ప్రకటించింది. ఇది వరకు 1000 మైళ్ళ 800 కిలో మీటర్ల) ఎత్తు వరకు గల వాయువు సాంద్రతలు మాత్రమే తెలుసును.

అంతరిక్షంలో ఉపగ్రహాలు చవి చూచిన ఉష్ణోగ్రతలను గురించి కూడా ఈ తొలి వాన్‌గార్డు విలువైన సమాచారం పంపింది. ఈ ఉపగ్రహం సంవత్సరం పాటు నిర్విఘ్నంగా అంతరిక్షంలో తిరుగుతూ ఉండటాన్ని బట్టే ఉపగ్రహాల మీద ఉల్కల, సూక్ష్మ ఉల్కల ప్రభావం గురించి వాటి క్రియా గుణాన్ని పరోక్షంగా గ్రహించ వీలవుతున్నది. వీటి వల్ల అంతగా ఇబ్బంది ఉండదని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

మానవ నిర్మిత ఉపగ్రహాల జాడలను గమనించే విషయంలో కూడా ఈ ఉపగ్రహం అమూల్య సమాచారం పంపింది.

అమెరికా సైన్యం శాటూరు ప్రపంచ భౌగోళిక పటాలు తయారు చేసే శాఖవారు దీపులు ఉనికిని సాధ్యమైనంత ఎక్కువ ఖచ్చితంగా గుర్తించటానికి గాను పసిఫిక్ దీపుల నుంచి ఈ ఉపగ్రహాన్ని ఎలెక్ట్రానిక్ పరిశీలనలు జరుపుతున్నారు.

ఈ సమాచారం వల్ల పసిఫిక్ ప్రాంతంలో నౌకల, విమానాల ఉనికిని గురించి నికరంగా గుర్తించే వీలవుతుంది ఈ దీపులను రిఫరెన్స్ పాయింట్లుగా ఉపయోగించే నౌకా, విమాన, నావిగేషన్ పద్ధతులు భవిష్యత్తులో ఇప్పటికంటే, ఇంకా చాల ఖచ్చితంగా ఉండేట్లు చేయటానికి ఇది ఉపయోగపడుతుంది,

గువామ్, వేక్, సమోవా, పనాపే క్వాజలైన్, అటాల్, క్లార్క్, ఫీల్డు (ఫిలిపీన్సు) దీపుల నుంచి ఈ పరిశీలనలు జరిపారు.

ఇందువల్ల ఈ ఐలండ్ల (దీపుల) చార్టును 250 అడుగుల కంటే ఎక్కువ తేడా లేకుండా తయారు చేయగలగవచ్చునను కుంటున్నారు. ఇదివరకు జరిగిన భౌగోళిక సర్వేలతో ఈ దీపులు 8000 అడుగుల తేడాల ఉండేలాగా మ్యాపులలో గుర్తించబడినట్లు నమ్ముతున్నారు. ఈ తొలి వాన్‌గార్డు ఉపగ్రహాన్ని అంతర్జాతీయ భూ భౌతిక విజ్ఞాన కార్యక్రమంలో భాగంగా అమెరికా ప్రయోగించి ఇది పంపిన సమాచారాన్ని ఈ కార్యక్రమం లోని మిగతా 65 దేశాలకు అందజేసింది.

శ్రీయు నూకు బర్మా పతకం బహూకరణ

రంగూన్, మార్చి 20

నిన్న ఇక్కడ "గాంధీ మెమోరియల్ హాలు"లో జరిగిన ఒక ప్రత్యేకోత్సవంలో బర్మాలోని భారతీయ రాయబారి శ్రీ లాల్జీ మెహ్రోత్రా కలకత్తా విశ్వవిద్యాలయం తరపున, బర్మా మాజీ ప్రధాని యు నూకు "కమలాపతకాన్ని" బహూకరించారు.

రాజధాని వార్తలు

కృష్ణాజిల్లా లోని వేదాద్రిని సందర్శించటానికి 400 మంది యాత్రికులతో తరలివెళ్లిన స్వామి చిన్మయానంద 23వ తేదీన రాజధానికి తిరిగి వచ్చారు.

○ ○ ○

ప్రముఖ ఫుట్‌బాల్ శిక్షకుడు శ్రీ ఎస్. ఎ. రహీం ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ స్పోర్ట్స్ అధికారిగా నియమించబడ్డారు.

○ ○ ○

హైదరాబాద్ పోలీస్ జట్టు గోలీ శ్రీ నబీ ఉద్యోగం నుంచి విరమించి కలకత్తాలోని స్పోర్టింగ్ క్లబ్‌లో ప్రొఫెషనల్ ఆటగాడుగా చేరారు.

○ ○ ○

నరసన్నగర్‌లో గత 22వ తేదీన జాతీయ కుటీర వాసుల సంఘం సమావేశం జరిగింది సుమారు 800 గుడిసెలు ఉన్న ఒక స్థలాన్ని అక్కడి హరిజన, గిరిజనేతర నివాసులకు ఇవ్వవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని నిశ్చయించబడినది.

○ ○ ○

హైదరాబాద్ రాష్ట్ర మజ్దూర్ సంఘం సమావేశం గత 22వ తేదీన ఇక్కడ సమాప్తమైనది.

○ ○ ○

తెలంగాణా ప్రాంత భారత సేవక్ సమాజ్ బోర్డు గత 20 వ తేదీన సమావేశమై మాజీ హైదరాబాద్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ కాళీనాథరావు వైద్యాయుష్కులకి సంతాపం ప్రకటించినది.

జహీరాబాద్‌లో మున్సిఫ్‌కోర్టు

జహీరాబాద్, మార్చి 23

ప్రస్తుతం అద్దెకొంపలోఉన్న మున్సిఫ్ కోర్టుకోసం ఒకభవనాన్ని నిర్మించాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించినది.

మెదక్ జిల్లా కలెక్టర్, సెషన్స్‌జడ్జి ఇటీవల ఇక్కడకువచ్చి భవనానికి అవసరమైనస్థలాన్ని చూచారు.

తాండూరు పురపాలక సంఘ సమావేశంలో అల్లరి

హైదరాబాద్, మార్చి 23

తాండూరు పురపాలక సంఘం ఈ నెల 15వ తేదీన సమావేశమైనపుడు వాద ప్రతివాదాలు తీవ్ర రూపం దరించి అల్లరి జరిగింది.

మాటా మాటా పెరగటం ప్రారంభమైన తర్వాత గౌరవనీయుడైన ఒక సభ్యుడు మరో సోదర సభ్యుడిపైన చెప్పుచెర్నలు కూడా జరిగింది.

ఎ. ఎస్. ఎస్.

న్యాసాలాండ్ పరిస్థితి గత శనివారంనాడు మాత్రం దుస్సంఘటనలేవీ జరగలేదట

న్యాసాలాండ్, మార్చి 22

మార్చి 3వ తేదీన అత్యవసర పరిస్థితి ప్రకటింపబడిన తరువాత, గత శనివారం మాత్రం, న్యాసాలాండ్‌లో, ఎట్టి దుస్సంఘటనలు జరగలేదని తెలుస్తున్నది.

ఇటీవల గాయపడిన ఒక ఆఫ్రికన్ వైద్యాలయంలో మరణించటం ద్వారా చనిపోయినవారి సంఖ్య 50 వరకు పెరిగింది.

న్యాసాలాండ్ ఉత్తర రాష్ట్రంలో మాత్రమే అల్లరిమూక ప్రభుత్వాన్ని ఎదిరించటం జరుగుతున్నదని తెలుపుతూ రాయల్ రొడీషియన్ వైమానిక దళం సుమారు ఒక లక్ష కరపత్రాలను ఆ ప్రాంతంలో నిన్నటి రోజున వదిలింది.

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ వ్యవహారాల్లో హైకమాండ్ జోక్యం

రెవెన్యూమంత్రి లేఖ వ్రాసిన మాట నిజమే

న్యూఢిల్లీ, మార్చి 23

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ వివాదంలో జోక్యం చేసుకోవటంగాని, లేదా మంత్రివర్గంనుంచి తప్పుకోవటానికి తనకి అనుమతి ఇవ్వటంగాని జరగాలని ఉత్తర ప్రదేశ్ రెవెన్యూమంత్రి శ్రీ చరణ్ సింగ్ కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి లేఖ వ్రాసినమాట నిజమే అని హైకమాండ్ ప్రతినిధిఒకరు నేడు ఇక్కడ ధృవపరిచారు.

ముఖ్యమంత్రి సంపూర్ణానంద్ పరిపాలన సక్రమంగా లేదని శ్రీ చరణ్ సింగ్ ఆ లేఖలో ఆరోపించాడట. దీనిపై చర్య తీసుకోబోయేముందు లేఖ విషయంపై ముఖ్యమంత్రికి తెలియజేసి ఆయన అభిప్రాయం తెలుసుకోవటం జరుగుతుందని హైకమాండ్ ప్రతినిధి అన్నారు.

లండన్ బ్యాంకులోని మాజీ హైదరాబాద్ సంస్థాన ధనం

పార్లమెంటుకుగలహక్కుపై పండిట్ పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 23

ప్రస్తుతం లండన్‌లోని వెస్టుమినిస్టర్ బ్యాంక్‌లో, మాజీ హైదరాబాద్ సంస్థానానికి చెంది ఉన్న స్టెర్లింగు ధనాన్ని స్వాధీనపరచుకొనటానికి భారత ప్రభుత్వం అవకాశం లభించినపుడు తగు చర్య తీసుకుంటుందని కేంద్ర దేశీయాంగ శాఖ మంత్రి పండిట్ పంత్ నేడు లోక్‌సభలో వెల్లడి చేశారు.

పై బ్యాంకులో ఉన్న 10 లక్షల స్టెర్లింగులను స్వాధీనపరచుకొనటానికి ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకున్నదని శ్రీ బి.సి. కుల్లా అడిగిన ప్రశ్నకు శ్రీ పంత్ పై సమాధానమిచ్చారు.

పై మొత్తాన్ని స్వాధీనపరచుకునే హక్కు పార్లమెంట్‌కు ఉన్నట్టు తోచదని పండిట్ పంత్ మరొక అనుబంధ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

యువ కళాకారులకు ప్రోత్సాహం

ఆకాశవాణి సంగీత నిర్మాతల సమావేశంలో డాక్టర్ కేస్కర్ ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 23

కేంద్ర రేడియో, సమాచార శాఖ మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ నిన్న యిక్కడ ఆకాశవాణి సంగీత నిర్మాతల చర్చా గోష్ఠిలో ప్రసంగిస్తూ, ఆకాశవాణి సంగీత నిర్మాతలు ప్రతిభావంతులైన యువ గాయకులను ప్రోత్సహించాలనీ, ప్రథమ శ్రేణి కళాకారుల దళాన్ని ఒక దానిని యీ విధంగా నిర్మించాలనీ విజ్ఞప్తి చేశారు.

లలిత సంగీతాన్ని అభివృద్ధి చేయడంలో చిక్కులున్నాయనే మాట వాస్తవమే అంటూ, భక్తి సంగీతం, జానపద సంగీతం వంటి వాటిని విరివిగా వాడుకలోకి తేవాలని డాక్టర్ కేస్కర్ సూచించారు. ఒక్కొక్కప్పుడు జానపద బాణీలకు మెరుగులు దిద్దడం అవసరం కావచ్చునని, అటువంటి సందర్భాలలో వాటిని మేలిరకమైనవని గాక అనుసరణలనే చెప్పి సమర్థించవలసి ఉంటుందనీ అన్నారు.

